Registered No. HSE-49/2016

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PUBLISHED BY AUTHORITY

PART VII EXTRAORDINARY

No.716 AMARAVATI, TUESDAY, DECEMBER 29, 2020 G.577

NOTIFICATIONS BY GOVERNMENT

--x--

Notifications Relating to the Administration of Panchayat Raj

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం, విజయవాడ

"ఆమ్ ఆద్మీ పార్టీ " పార్టీ ఒక క్రొత్త రాజకీయ పార్టీగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదయ్యే ప్రక్రియలో జారిచేయబడిన నోటీసు

పంజాబ్ మరియు జాతీయ రాజధాని భూభాగమైన ఢిల్లీ లందు రాష్ట్ర పార్టీగా భారత ఎన్నికల సంఘము వద్ద గుర్తింపు పొందబడి, 'చీపురు ' గుర్తు కేటాయించబడిన "ఆమ్ ఆద్మీ పార్టీ", రాజకీయ పార్టీల నమోదు మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2001 నకు లోబడి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద 'రాజకీయ పార్టీగా' నమోదు చేసుకొనుటకై మరియు అదే గుర్తైన 'చీపురు' గుర్తును కేటాయించుకొనుటకై సదరు పార్టీ జాతీయ అధ్యక్షులైన శ్రీ పంకజ్ కుమార్ గుప్త , జాతీయ కార్యదర్శి అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. పార్టీ ప్రధాన కార్యవర్గములో శ్రీ అరవింద్ కేజ్రీవాల్ జాతీయ కన్వీనర్ గాను, శ్రీ పంకజ్ కుమార్ గుప్త గారు జాతీయ కార్యదర్శి గానూ మరియు శ్రీ ఎన్. డి. గుప్త జాతీయ కోశాధికారి గాను వ్యవహరించెదరు. సదరు పార్టీ నమోదుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, క్రొత్త విభాగాధిపతుల భవనము, ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం ఎదురుగా, ఎమ్.జి. రోడ్, విజయవాడ-520010, ఆంధ్ర ప్రదేశ్ వారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలేమీ రానియెడల, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు 'ఆమ్ ఆద్మీ పార్టీ' ని రాజకీయ పార్టీగా నమోదు చేస్తూ 'చీపురు' గుర్తును కేటాయించు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

సం|| డా. జి. వాణి మోహన్

విజయవాడ, **కార్యదర్శి**

తేది: 29.12. 2020 **ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం**

--XXX --